RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 12 శనివారం సంపుటి : 29 సంచిక : 84


2లో

## బొప్పాయి రైతులకు మాజీ ఎమ్మెల్యే 'అన్నా' పరామర్శ

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



- ఎమ్మెల్యే ముత్తుముల

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్11):అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. పూలే జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. 2లో

# సమాజం లో గుర్తింపు గౌరవం ప్రధానం



- విద్యార్థులు శక్తి,యుక్తిని ప్రదర్శించాలి
- మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11): విద్యార్థులుగా నేర్చిన విద్య,విజ్ఞానాన్ని శక్తిగా యుక్తిగా మార్చుకొని రాణించాలని, సమాజం లో గుర్తింపు గౌరవం కోసం పని చేయాలని మాజీ ఎమ్మెల్యే,కిట్స్ విద్యా సంస్థల చైర్మన్ అన్నా రాంబాబు, విద్యార్థుల కు పిలుపునిచ్చారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇ.సి.ఇ గ్రూప్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం చేసిన ప్రతీ అంశం ద్వారా సముపార్జించిన తెలివితేటలని దైనందిన జీవితంలో 2లో

# మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి





- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

అగ్ని న్యూస్, ఒంగోలు (ఏప్రిల్11): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమలను అమలు చేస్తున్నాయని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బిసి కార్పోరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్దిదారులకు మెగా రుణ మేళా, యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత,డి ఆర్ ఓ చిన ఓబులేసులతో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు అవసరమైన రుణాలు పంపిణీ చేయడం తో పాటు అన్ని రంగాలలో వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులే ఇందుకు నిదర్శనమని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర, పి యం ఈ జి పి, విశ్వకర్మ పథకాలు ఈ దిశగా తెచ్చినవే నని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8 మంది బి సి లకు క్యాబినెట్ లో స్థానం కల్పించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర ఆవిష్కరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, వికసిత భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు.మంత్రి స్వామి మాట్లాడుతూ బి సి సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా అవసరమైన ఆర్థిక సహాయం చేసేలా కార్పోరేషన్లను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. రుణాల పంపిణీకి పారదర్శకంగా గా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని లబ్దిదారులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలోభాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అక్షరాస్యత 62 శాతంగా వుందని, మహిళలలో అక్షరాస్యత 53 శాతమేనని చెప్పారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడంలో అందరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్ డాక్యుమెంట్ లో ఆయా అంశాలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు.ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదిశగానే పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకాసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ని కాంక్షించిన పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తి తో ఆయా వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు లో బి సి భవనం నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టరునుకోరారు.మేయర్ మాట్లాడుతూ ఏకంగా గాంధీజీతోనే మహాత్మా అని పిలిపించుకున్న గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి,తన భార్యను చదివించి, ఇతర మహిళలకు పాఠాలు చెప్పేలా టీచర్ ను చేసిన అభ్యుదయవాది పూలే అని కొనియాడారు.బి సి సంఘ నాయకులు చిరంజీవి, ఇతర లబ్ధిదారులు ఈ సందర్భంగా మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం 671 మందికి రూ.16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును ఈ కార్యక్రమం లో అందిచారు. లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను కూడా పంపిణీ చేసారు.అనంతరం జీవనోపాధికి అవసరమైన ట్రాక్టర్లు, కుట్టు మిషన్లు, ఇతర యూనిట్లు పొందిన లబ్దిదారులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఇతర అతిధులు వీక్షించారు. 2లో

## బొప్పాయి రైతులకు మాజీ ఎమ్మెల్యే 'అన్నా' పరామర్శ

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 11): గురువారం వీచిన పెనుగాలులకు పొదిలి మండలం పాములపాడులో నష్టపోయిన బొప్పాయి రైతులను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం సమన్వయ కర్త అన్నా రాంబాబు శుక్రవారం కలిశారు. పొలాల్లో నేలపాలైన బొప్పాయి చెట్లను పరిశీలించారు. అకాల వర్షం,గాలికి వాటిల్లిన నష్టం గురించి వాకబు చేశారు.నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమని, అటువంటి విద్యను వెనుకబడిన వర్గాలకు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేసినమహోన్నత వ్యక్తి పూలే అని వారి ఆశయాలే లక్ష్యంగా నేడు ఎన్డీయే ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## సమాజం లో గుర్తింపు గౌరవం ప్రధానం

మొదటి పేజి తరువాయి

ఉపయోగ పడేవిధంగా చేసుకోవాలన్నారు.శపెడ ధోరణులతో యువత నష్టపోవడం ,విలాసాలకు అలవాటుపడి మోసాలకు పాల్పడడం వంటి అవాంఛనీయ సంఘటనలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఉజ్వల భవితకు ఎవరికి వారే సంసిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి , రంగనాయకులు, ప్రభాకర్ అనిల్,తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమం లో బి సి కార్పోరేషన్ ఈ డి వెంకటేశ్వరరావు, ఆర్ డి ఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, ఎల్ డి యం రమేష్, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్,
గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ రామచంద్ర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### జీవనోపాధికి ఊతం

నేను బట్టల వ్యాపారం చేయడానికి అవసరమైన రుణం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేశాను. ప్రభుత్వం నాకు రుణం మంజూరు చేసింది. ఈ విధమైన ఆర్థిక సహాయం నాకు లభించడం ఇదే నాకు మొదటి సారి. మెరుగైన జీవనోపాధి కోసం దీనిని వినియోగించుకుంటాను.

– శ్రీవాణి (లబ్ధిదారు), టంగుటూరు.

### వ్యాపార అభివృద్ధికి దోహదం ...

నేను కిరాణ షాపు ఏర్పాటు చేసుకున్నాను. రుణం కోసం దరఖస్తూ చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి సారి నాకు ఇలాంటి ఋణం లభించినందుకు సంతోషంగా వుంది. ఈ డబ్బులతో షాప్ ను విస్తరించుకుంటాను.ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

కంచర్ల చేన్నకేశవ రావు (లబ్దిదారుడు), ఎండ్లూరు

ఈ కార్యక్రమానికి ముందుగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఉన్న పూలే విగ్రహానికి మంత్రులు సత్య కుమార్ యాదవ్, డా. డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నుకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాధ సుజాత, డి ఆర్ ఓ బి. చిన ఓబులేసు, జిల్లా బి సి సంక్షేమ అధికారి అంజల, ఎస్సీ సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, మైనార్టీ కార్పోరేషన్ ఈ డి ధనలక్ష్మి, డి ఈ ఓ కిరణ్ కుమార్, ఆర్ డి ఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు,పలువురు ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తొలుత విద్యుత్ భవన్ వద్ద వున్న పూలే విగ్రహానికి కూడా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.

## సాక్షి విలేకరుల పై అక్రమ కేసులు ఎత్తి వేయాలి



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్11):నియోజకవర్గంలో వైయస్సార్సీపీ కార్యకర్తను, టిడిపి నాయకులు హత్య చేశారని సాక్షిలో ప్రచురితమైన వార్తపై ఆ జిల్లాలోని ఒక టిడిపి అధ్యక్షుడి ఫిర్యాదు మేరకు సాక్షి ఎడిటర్ తో పాటు ఆరు మంది రిపోర్టర్ల పై అక్రమ కేసులు బనాయించినందుకు నిరసనగా శుక్రవారం మార్కాపురం ప్రెస్ క్లబ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ త్రివినాగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మల్లిక్ మాట్లాడుతూ పత్రికల్లో అన్ని రకాల వార్తలొస్తుంటాయని నచ్చకపోతే ఖండనివ్వచ్చని అలా కాకుండా పత్రికలను కూడా పార్టీలతో ముడిపెట్టి అక్రమ కేసులు బనాయించడం మంచి సాంప్రదాయం కాదని ఆయన ఖండించారు. అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణానికి చెందిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం




అగ్ని న్యూస్,తర్లుపాడు(ఏప్రిల్ 11): గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ, దస్తగిరి ని కలవడం జరిగింది. తర్లుపాడు విషయంలో చుట్టుపక్కల ప్రాంతం గురించి, పిల్లలు చెడు దారి పట్టకుండా నెలకు ఒకసారి వాళ్ళ కౌన్సిలింగ్ ఇవ్వాలని,ప్రధాని మోడీ ఆలోచించే విధివిధానాల గురించి మనమందరము పిల్లలకు కౌన్సిలింగ్ ద్వారా మంచి దారి మంచి మాటలు,ఉదాహరణకు, మన్ కి బాత్ విషయాలు, వాళ్ళ కౌన్సిలింగ్ చేస్తే సరిపోతుందని ఇప్పుడు ఉండే యువత ,చెడు దారి పట్టకుండా చూసుకుంటారని, అది పోలీసు వ్యవస్థ చేయగలుగుతారని మా నమ్మకం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు జాతీయ కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ, అలాగే జిల్లా సెక్రెటరీ మొర్రిబోయిన చిన్నయ్య, అలాగే జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిటి మద్దెల లక్ష్మీదేవి పాల్గొనీ ధన్యవాదాలు తెలిపారు.

## పూలే కి బీజేపీ నాయకులు నివాళి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11):అట్టడుగు వర్గాల కులాలకు మార్గదర్శకులు జ్యోతిరావు పూలే అని ఆయన జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం మరువలేని శుభదినమని ఆ పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం కరెంట్ ఆఫీస్ దగ్గర, ఆయన విగ్రహానికి జనతా పార్టీ నాయకులు పూలమాల తో మహాత్మా రావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. మన మానవ జాతికి, అదేవిధంగా మహిళా జాతికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన వ్యక్తి అని, ప్రస్తుతం మహిళలు ప్రతి ఉద్యోగాలలో ముందడుగు లో ఉన్నారంటే, ఆయన ఇచ్చిన నినాదమే అని అన్నారు. ఆయనలా ఆయన సతీమణి ఒక టీచరు కూడా అదే విధంగా సోషల్ సర్వీస్ ఆక్టివిటీ స్,అడుగంటిన కులాలను ముందు నడిపించే ఆలోచనతో, ముందుకు తెచ్చిన వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. యువకులు, ఆయన ఆశయాలతో ముందుకు నడవాలని భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలబెట్టాలని చెప్పి ,భారతీయ జనతా పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజినీ,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ,కృష్ణ, జిల్లా సెక్రెటరీ మొర్రిబోఇన చిన్నయ్య, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు మద్దెల లక్ష్మి దేవి, మల్లికార్జున్, కామేశ్వరరావు, బైసాని నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఘనంగ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11):ఎంప్లాయిస్ అసోసియేషన్- ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ ప్రాంగణం మార్కాపురంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బి.సి. ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ గౌరవ సలహాదారులు చోడా వెంకట రజనీకుమార్ , జూనియర్ కాలేజి రిటైర్డు ప్రిన్సిపాల్ యాసం బాల శంకరయ్య, బిసి ఉద్యోగ సంఘం నేత పి.సి.వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డు ప్రిన్సిపాల్ యాసం బాల శంకరయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల విద్య ప్రాధాన్యత గుర్తించి బాలికలకు చదువు చెప్పెందుకు తన బార్య సావిత్రిభాయి పూలే ను ఉపాధ్యాయినిగా తయారు చేసి దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను 1848 లో మహారాష్ట్రలోని పూణే పట్టణంలో స్థాపించి అందరికీ విద్యను అందించేందుకు దారి చూపారని తెలిపారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను ప్రాలదోలి విజ్ఞానం వైపు పయనించేందుకు 1873 సంవత్సరం లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి జాతిని చైతన్యం చేశారని అన్నారు. వీరి దార్శనికత లో ఎందరో సంఘ సంస్కర్తలు సమాజం లోని రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని వీరి సేవలను గుర్తుచేశారు. అందరికీ విద్యా హక్కు స్ఫూర్తి ప్రధాతలు పూలే దంపతులని, తన గులాంగిరి రచన ద్వారా సమాజంలో సాంఘిక సంస్కరణకు పిలుపునిచ్చిన వారని బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.సి.వెంకటేశ్వర్లు పూలే దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత లక్ష్మీ చెన్నకేశవస్వామి రజత రథోత్సవం కమిటీ సభ్యులు పిన్నెబోయిన శ్రీనివాసులు (మార్కెట్ శ్రీను),సగర సంఘం మార్కాపురం అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, నక్కా వెంకట రమణ (బ్రిక్స్), రిటైర్డు ఎస్సై ఆరెపల్లి శ్రీనివాసులు, కొప్పుల వెంకట రమణ, జల సూత్రం సుబ్బారావు, నక్కా రమణ, జలసూత్రం శ్రీను, ఇమ్మడి శివ, విద్యుత్ కార్యాలయ ఉద్యోగులు రాజేంద్ర ప్రసాద్, డాక్యుమెంట్ రైటర్ దేవానంద్, పలువురుబిసి ఉద్యోగ సంఘం నేతలు హాజరయ్యారు.



## కమలా కాన్సెప్ట్ స్కూల్ లో అట్టహాసంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుక

అగ్నిన్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 11): స్థానిక కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలా విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సింధుజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వున్న పరిస్థితులను గ□మనించి నైపుణ్యాధారిత విద్య యొక్క ఆవశ్యకతను తెలుసుకొని ఈ తరం విద్యార్థులకు అవసరమైన విద్యను అందించాలని సూచించారు. కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం. పెద్ద పుల్లయ్య మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో ఇది పునాది దశ అని ఈ దశలో ఆటల ఆధారిత విద్య, కార్యకలాపాల ఆధారిత విద్య అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు చాలా ఆసక్తిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంతేకాకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## బాలికలలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11):పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఐసిడిసి ఆధ్వర్యంలో నాలుగో రోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలకు రక్తహీనత (అనీమియా) సమస్య గురించి అవగాహన కల్పించారు.పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే లాభాలు, ముఖ్యంగా ఐరన్, విటమిన్‌లు వంటి పోషకాల అవసరాన్ని వివరించారు. ఆహారంలో కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, విత్తనాలు వంటి పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించారు. అంతేగాక, మొబైల్, టీవీ వంటి స్క్రీన్ ఆధారిత పరికరాల వాడకం వల్ల కలిగే అనర్థాలు గురించి పిల్లలకు వివరించారు. సే నో టూ స్క్రీన్ నినాదంతో పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించడం వల్ల ఒత్తిడి, కళ్లపై ప్రభావం, నిద్రలేమి వంటి సమస్యల నివారణ సాధ్యమవుతుందని వివరించారు.ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులలో మంచి స్పందనను కలిగించింది.

## బీజేపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో పూలే కి నివాళులు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 11): జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బిజెపి బీసీ సెల్ నాయకులు రామకృష్ణ బోగెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ లో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలంకృతం చేసి పూలే ఆశయాలను కొనసాగిస్తామని ప్రజలందరూ కూడా వారి అడుగుజాడలలో నడవాలని ఆ మహనీయునికి ఘనంగా స్మరించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ కేంద్రాలను పెంచాలి : బీజేపీ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్11): నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆధార్ అప్డేట్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరుతూ మండల ఈ ఓ ఆర్ డి ఈదుల రాజశేఖర్ రెడ్డి కి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డులో ఉన్నటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలపడం జరిగిందని,అయితే ఎర్రగొండపాలెం పంచాయతీలో నాలుగు గ్రామ సచివాలయాలు ఉన్నప్పటికీ కేవలం ఒక్క సచివాలయంలో మాత్రమే ఆధార్ అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా త్వరలో ముగియబోతుందని కావున ఎర్రగొండపాలెం గ్రామ పంచాయితీలో ఆధార్ అప్డేట్ కేంద్రాలు సంఖ్య పెంచి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గుండారపు ఈశ్వర్, జిల్లాకార్యవర్గ సభ్యులు అశోక్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు బాదరయ్య గౌడ్, పుల్లల చెరువు మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి ,పోసాని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కాటమరాజు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా కు ఘన సత్కారం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్11): నియోజకవర్గ పరిధిలోని దేవరాజు గట్టు గ్రామంలో కాశినాయన ఆశ్రమం నందు కాటమరాజు దేవస్థాన నూతన అధ్యక్షుడుగా నియమించబడిన గుమ్మా గంగరాజు యాదవ్ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల యాదవులు పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేశారు.నూతన అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి యాదవ పెద్దలందరి సహకారం తీసుకొని అభివృద్ధి కి తోడ్పడుతానని కమిటీ సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లెడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఏరిక్షన్ బాబు, నూకసాని బాలాజీ,బీద రవిచంద్ర తదితర రాష్ట్ర పెద్దలందరినీ కలిసి త్వరలో కాటంరాజు ఆలయం వద్ద జరిగే సమావేశంలో ఆలయ అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి వారి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.కాటమరాజు ఆలయ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ సహకారంతో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మిగతా అన్ని పార్టీల మాజీ ప్రస్తుత నాయకుల సహకారం తీసుకుని కాటంరాజు దేవస్థానాన్ని రాష్ట్రం స్థాయిలో గొప్పగా తీర్చిదిద్దేందుకు నూతన అధ్యక్షుడికి అందరూ సహకరించాలని అభ్యర్థించారు.సమావేశం అనంతరం గుమ్మా గంగరాజును పి ఎల్ పి యాదవును యాదవ సోదరులందరూ కూడా ఘనంగా సన్మానించారు..

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్11): పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వారితో పాటు వారి సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

### యంఈఓ ఆంజనేయులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్11):మండల విద్యాశాఖా కార్యాలయంలో యంఈఓ ఆంజనేయులు అధ్యక్షతన జ్యోతీబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా పూలే పటానికి యంఈఓ లు ఆంజనేయులు,మల్లూ నాయక్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.యంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల జీవితాలలో విద్యా వెలుగు రేఖలు పూయించిన ఆశాజ్యోతీ అనీ ,విద్యయే సమాజోద్ధరణకు మొదటి మెట్టు అనీ , ఆనాటి కాలంలో సమాజంలో వున్న అసమానతలకు ఎదురొడ్డి పోరిడిన ధీశాలి అనీ , తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు చెప్పటం ప్రారంభించి స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన సంఘసంస్కర్త అనీ ఆయన సేవలు ఎనలేనివనీ , అందరికీ ఆదర్శమనీ కొనియాడారు. చిన్నప్పుడే మానవ హక్కులు , ప్రాధమిక సూత్రాలపై అవగాహన జ్ఞానాన్ని సంపాదించారని, చిన్నప్పుడే ఛత్రపతి శివాజీ పై అభిమానంతో ఆయన జీవితం చదవటం వల్ల ఆయన ప్రభావంతో దేశభక్తి నాయకత్వ లక్షణాలు అలవడినాయని అన్నారు.సమాజంలో దాదాపు సగభాగం వున్న స్త్రీలు అభివృద్ధి చెందక పోతే సమాజం వెనుకబాటుకు గురౌతుందన్నారు. అందుకు ప్రధానంగా స్త్రీ విద్య అవసరమనీ , తను తన భార్యను పాఠశాలకు పంపించి ఆదర్శంగా నిలిచారన్నారు.1848 లో బాలికల కోసం పాఠశాలను స్థాపించి కులాలతో సంబంధం లేకుండా అందరికీ ప్రవేశాలు కల్పించిన మహోన్నత వ్యక్తి అనీ అందరూ ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు. యంఈఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ బాల్యవివాహాలు , వితంతు పునర్వివాహాలపై సమాజాన్ని జాగరూకత చేసిన వ్యక్తిగా కొనియాడి ఆయన సేవలు ఆదర్శ నీయమనీ,ఆచరణ నీయమనీ పిలుపు నిచ్చారు.పాఠశాలల్లో చిన్న తనం నుంచే ఇటు సంఘసంస్కర్తలు , దేశనాయకుల జీవితాలు విద్యార్థులకు తెలియచేయాలని పిలుపునిచ్చారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో జ్యోతీబాపూలే జయంతి వేడుకలు విద్యార్థుల వేషధారణలు,కోలాటాలు , కళాజాతరలతో ఉత్సాహంగా నిర్వహించినట్లు యంఈఓ ఆజనేయులు తెలిపారు.కార్యక్రమంలో నాగేశ్వరరావు నాయక్, నందగోపాల్,జిలానీ భాషా, నాగరాజు, దాదా భాషా , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ యంటీ లు మూర్తి ,కోటేశ్వరరావు, యల్లయ్య, శ్రీనివాసులు, దుర్గారావు, హనుమానాయక్ , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆయన సేవలు కొనియాడారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలతో ముందుకు కొనసాగుదాం



### - వైకాపా మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్11): మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలతో ముందుకు కొనసాగుదామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన ఏకైక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన జీవిత కాలంలో విద్యకు ప్రాధాన్యత కల్పించాలని ఆదేశిగానే అడుగులు వేస్తూ విద్యతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని ఆలోచనతో విద్యకు ప్రముఖ ప్రాధాన్యత కల్పించారన్నారు. అటువంటి నాయకుడి అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడుద్దామని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11): నియోజకవర్గ జనసేన కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు,జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బట్టగిరి మురళి, ప్రసాద్, బెల్లంకొండ రామకృష్ణ, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, గుండెబొమ్ము శ్రీను,గ్రంధే మోహన్, శివ సింగ్, గ్రంధే కిషోర్, గ్రంధే చిన్న, గ్రంధే రంగనాథ్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నాటుసారా తయారు మద్యం బెల్ట్ షాపు నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు





అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్11): బేస్తవారిపేట మండలంలోని కోనపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులను, ఖాజీపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పాత నేరస్తులు అయినందున బేస్తవారిపేట ఎమ్మార్వో వద్ద రెండు సంవత్సరాలకు 2,00,000 రూపాయలకు ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి బైండోవర్ కేసులు నమోదు చేశారు. తదుపరి బేస్తవారిపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో నవోదయం 2.0 కార్యచరణలో భాగంగా మండల్ లెవెల్ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో నాటుసారా నిర్మూలించుటకు తదుపరి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా,అక్రమంగా మద్యం తరలించినా,అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## అట్టహాసంగా ఎమ్.ఎన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11):సినీ నటుడు,మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎం ఎన్ రెడ్డి (ముమ్మడి నరసింహ రెడ్డి) పుట్టినరోజు వేడుకలు గురువారం దరిమడుగు గ్రామంలోని ఆటోనగర్ లోని కార్యాలయం లో కుటుంబ సభ్యులు, మిత్రులు సన్నిహితుల మధ్య ఘనంగా జరిగాయి. మిత్రులు ఎమ్.ఎన్ రెడ్డి చేత కేక్ కట్ చేపించి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిగా సహాయం చేస్తూ మంచికి మారుపేరు గా నిలిచిన ప్రాణ మిత్రుడు ఎమ్.ఎన్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లి మరెన్నో పుట్టినరోజు వేడుకలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఫోన్ కాల్స్,సోషల్ మీడియా, ఫేస్ బుక్ ల ద్వారా నిండు మనస్సు తో ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క మిత్రుడికి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ వేడుకల్లో ఎమ్ ఎన్ రెడ్డి,షేక్ అన్వర్ హుస్సేన్ ల కుటుంబ సభ్యులు,కే ఎల్ రాజు,గెల్లి చౌడేశ్వర రావు, సుబ్బారావు,దుర్గ,బాలకృష్ణ,చోటు,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# దిగజారి పోతున్న భూగర్భ జలాలు ఎండుతున్న పంట తోటలు




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్11):దిగజారి పోతున్న భూగర్భ జలాలు, ఎండుతున్న పంట తోటలు, రైతులకు దక్కని మద్దతు ధర, వెలుగొండ ప్రాజెక్టు కోసం రైతులు ఎదురు చూస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. మండలంలోని వీరాయిపాలెం, సాయిబాబా నగర్ తదితర గ్రామాలలో రైతులు యొక్క పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి వర్గం పరిశీలించారు. రైతుల యొక్క పరిస్థితి వారు పండించే పంటలు, భూగర్భ జలాలు ఎంత లోతుకు పడిపోయాయనీ, భూగర్భ జలాలను పంటలకు ఎలా అందిస్తున్నారు, ఒక్కొక్క రైతు ఎన్ని బోర్లు వేశారు, వాటిల్లో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి. పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రైతు సంఘం ప్రతినిధి వర్గం ఈ గ్రామాలలో ఉన్న రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కరువు చాలా తీవ్రంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో గతంలో రైతులు నిమ్మ, బొప్పాయి, బత్తాయి, అరటి, దానిమ్మ తదితర పంటలు సాగు చేశారన్నారు. కొందరు రైతులు ఈ కరువు పరిస్థితులను అధిగమించడానికి పదుల సంఖ్యలో బోరుబావులు తవ్వించారన్నారు. కొందరు రైతులు తెనాలి, అద్దంకి, పర్చూరు తదితర ప్రాంతాల్లో ఉన్న భూమిని అమ్ముకుని, యర్రగొండపాలెం ప్రాంతంలో భూములను కొనుక్కొని సాగు చేస్తున్నారు. ఈ ప్రాంత రైతులు చాలా దయనీయమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కొందరు మళ్లీ ఈ ప్రాంతంలో ఉన్న భూములను అమ్ముకొని వాళ్ళ సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. రైతులు ఈ ప్రాంతంలో భూములు కొని బోరు బావులు తవ్వించినప్పుడు 200 అడుగులలో నీళ్లు పడ్డాయి. ప్రస్తుతం 1000 నుంచి 1200 అడుగులు తవ్విన నీళ్లు పడటం లేదు. ఒక్కొక రైతు ఐదు నుంచి పది బోర్లు దాకా తవ్వించారన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం వచ్చే సమయానికి ఈ ప్రాంత రైతులకు ఒక యజ్ఞం లాగా మారుతుందన్నారు. సమీప ప్రాంత గ్రామాల నుంచి రెండు కిలోమీటర్ల మేర పైపులు పరుచుకొని నీళ్ళు కొనుక్కొని మొక్కలను బతికిస్తున్నారు. ఈ ప్రాంతంలో రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని ఆయన విమర్శించారు. ఒకవేళ కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం నుంచి ఎటువంటి పథకాలు అందటం లేదన్నారు. ఏ పంట వేసిన సరైన మద్దతు ధర లేక రైతలు పెట్టిన పెట్టుబడులు కూడా రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మందుకొట్టుటకు కూలీల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌలు చేసుకునే రైతుల పరిస్థితి ఇంకా దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వం ఈ మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించి, రైతులకు నీటి రవాణా ఖర్చును ప్రభుత్వం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో రైతులు పండించిన పంటలు సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా ఖర్చుల్లో ప్రభుత్వం సగభాగం భరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో రైతుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులతో సమావేశాలేసి రైతుల ఇబ్బందులను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో రైతులు వేసుకున్న పంటలు బతకాలంటే పులసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలని ఆయన తెలిపారు. 1996లో చంద్రబాబు నాయుడు ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ముందుకుపోయిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు కూడా వెలుగొండ ప్రాజెక్టుకు నామమాత్రంగా నిధులు ఇస్తే ఎలా పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో ఈ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. ఇంకా ఎంతకాలం ప్రాజెక్టు కోసం వేచి ఉండాలని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలోని ప్రజల దాహార్తిని తీర్చడానికి తక్షణమే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి త్రాగు, సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నె సాంబశివరావు, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, రైతులు అంగిరేకుల చంద్రశేఖర్, అంగిరేకుల వెంకటరావు, ముప్వ చక్రవర్తి, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth



# చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్, గిద్దలూరు(ఏప్రిల్ 11): మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరం కట్ట, రాచర్ల గేటు, ఆర్టీసీ బస్టాండ్, ఎమ్మార్వో ఆఫీస్ నందు చలివేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. గిద్దలూరు ప్రజలకి నీటి సమస్యని తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, గిద్దలూరు ప్రజలకి ఆహ్లాదకరంగా పార్కులను నిర్మిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యాడ్ చైర్మన్ బాలయ్య, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కౌన్సిలర్ లోక్కు రమేష్, బిల్లా రమేష్ ,పెద్దవలి, శానిటరి ఇన్స్పెక్టర్ టాపావళి, మున్సిపల్ స్టాఫ్ ,నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం



- ఘనంగా పూలే జయంతి వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 11): స్థానిక ప్రెస్ క్లబ్ నందు జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలు శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్, విముక్త చిరుతల కక్షి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తూమాటి అచ్చయ్య అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా బీసీ నాయకులు మస్తానయ్య, అబ్బూరి అల్లూరయ్య లెక్చరర్,వైస్ చైర్మన్ నల్లభోతుల శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ దేవలూటి శంకర్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ యాసం బాల శంకరయ్య రిటైర్డ్ టీచర్ టి.పి వెంకటేశ్వర్లు, పేరూరి వెంకటేశ్వర్లు,గాలం కాశయ్య, వెన్న శ్రీను,డాక్టర్ రాహుల్, లెక్చరర్ మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్, మాదాసి రంగనాయకులు మాట్లాడుతూ నిమ్న జాతుల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అమోఘమైనదని కొనియాడారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆ మహోన్నత వ్యక్తికి నేటి కి భారతరత్న ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. భారత ప్రభుత్వం స్పందించి మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికి భోజన వసతిని ఏర్పాటు చేశారు.

# బీసీ భవన్ లో పూలే జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11): స్థానిక బీసీ భవన్ లో శుక్రవారం జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ పి యాదవ్,బుర్రి వెంకటేశ్వర్లు, చక్రపాణి యాదవ్, అల్లం శీను, బుల్లెట్ శీను లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే గొప్పతనాన్ని కొనియాడారు.

# అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్11): స్థానిక ఇండో ఫ్యాక్టరీ ఏరియా,ఎస్సీ బి సి కాలనీ అంగన్వాడి సెంటర్లలో సిడిపిఓ సుశీల దేవి సూచనల మేరకు సూపర్వైజర్ రవి కుమారి ఆధ్వర్యంలో జాతీయ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిశోరి బాలికలకు పౌష్టికాహారం పై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. కిషోరి బాలికలతో అంగన్వాడి సెంటర్లో, ఎస్సీ బీసీ కాలనీలోని ప్రైమరీ స్కూల్లో విత్తనాలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రవికుమారీ, ఎస్సీబీసీ కాలనీ స్కూల్ హెచ్ఎం తోటలత, అంగన్వాడి కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# గిద్దలూరు పట్టణానికి శాశ్వత నీటి సరఫరా కల్పించేందుకు ఎఐఐబి ప్రాజెక్ట్ ద్వారా రూ.153.24 కోట్లు



- ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 11): ప్రభుత్వం ఎఐఐబి ప్రాజెక్ట్ ద్వారా గిద్దలూరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 153 కోట్ల రూపాయలు విడుదల చేసింది అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మోహన్ ,ఈఈ సంజయ్,డిఈ ఆదాం షఫీ,మున్సిపల్ కమిషనర్ లతో సమావేశమై, నీటి వనరుల లభ్యత మరియు నీటిని సరఫరా చేయుటకు అవసరమైన రూట్ మ్యాప్ పై సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం గిద్దలూరు పట్టణ ప్రజలకు ఏడాది పొడవునా నిరంతరంగా మంచి నీటి సరఫరా అందించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులలో ఎలాంటి రాజీ లేదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

# డాక్టర్ పిచ్చిరెడ్డి ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 11): పట్టణం లోని కమల హ్యాపీ హోమ్స్ నందు నివాసం ఉంటున్న డాక్టర్ శివ కుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, శివ కుమారి భర్త డాక్టర్ పిచ్చిరెడ్డి ని శుక్రవారం పరామర్శించారు. అన్నా వెంట వైకాపా నాయకులు గొలమారు శ్రీనివాస్ రెడ్డి,పోరెడ్డి చెంచిరెడ్డి, పానుగంటి మురళి తదితరులు ఉన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)